# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 198 పేజీలు - 08 బుధవారం 11 జూన్ 2025


## జూలైలో ఇంజనీరింగ్ కౌన్సిలింగ్

**- ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్10:** వచ్చే జులై మొదటి వారంలో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ నిర్వహించ నున్నట్లు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. ఆగస్టు 14లోపు ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ పక్రియ పూర్తి చేస్తామన్నారు. అనుమతి లేకుండా కొందరు విద్యాసంస్థలు నడుపుతున్నారు.. వాటిలో విద్యార్థులు చేరుతున్నారు. నెక్స్ట్ వేవ్, బైట్ ఎక్స్ఎల్ టె-క్ ఎడ్, లీప్ స్టార్ట్, ఇం-టె-ల్లిపాత్ సంస్థలకు నోటీసులిచ్చాం. వివరణ కోసం ఈనెల 13 వరకు విద్యాసంస్థలకు గడువు ఇచ్చాం. డీమ్డ్ వర్సిటీతో ఒప్పందం చేసుకున్నట్టు- విద్యాసంస్థలు చెబుతున్నాయి. ఇంజినీరింగ్ విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నాయి. డీమ్డ్ వర్సిటీల అంశం కోర్టు పరిధిలో ఉంది. బీ కేటగిరీ సీట్ల అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. బీ కేటగిరి సీట్ల కేటాయింపుపై ప్రభుత్వానికి లేఖ రాశాం. సిలబస్ మార్పుపై కసరత్తు చేస్తున్నాం.

# మోడీ పాలనలో పేదరికం 11.28 శాతానికి తగ్గింది

- దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు
- నీతి ఆయోగ్ రూపకల్పన మోడీ ఆలోచనే
- పన్ను చెల్లింపుదారుల్లో 127 శాతం పెరుగుదల
- భారత రక్షణ వ్యవస్థ సత్తా ప్రపంచ దేశాలకు తెలిసింది
- విజయవాడలో మీడియాతో మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**తొలి అక్షరం/విజయవాడ,జూన్10:** దేశంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఏ పాలనలో 2013.-14లో పేదరికం 29.17 శాతం ఉండగా, 2022.-23 నాటికి 11.28 శాతానికి తగ్గి ఏకంగా 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో స్వర్ణయుగానికి అడుగులు పడి 11 ఏళ్లు పూర్తవుతోందని అన్నారు. 2014లో ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ

మిగతావి 2లో

# ఢిల్లీలోనే మకాం వేసిన సీఎం రేవంత్



- మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు
- కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ
- కెసి వేణుగోపాల్, ఖర్గేలతో సిఎం మంతనాలు
- పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్10:** తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుం టాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయం కు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల

మిగతావి 2లో



## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

- మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు
- చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు
- భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్

**తొలిఅక్షరం/గజ్వేల్,జూన్10:** కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి

మిగతావి 2లో

## బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

- తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి
- రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ
- ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు
- ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి





**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్10:** తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోందని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని

మిగతావి 2లో

## అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

- ఈ మేరకు సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు డీపీఆర్ సిద్ధం చేయాలి
- మంత్రివర్గ ఉపసంఘం ఆదేశాలు



**తొలి అక్షరం/హైదరాబాద్,10:** హైదరా బాద్‌ను అంతర్జాతీయ సినీ సిటీగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. నగరంలో మరింతగా సినీరంగం అభివృద్ధి చెందాలని ఆశించారు. ఇందుకు తగుచర్యలు అవసరమని అభిప్రాయ పడింది. సినీరంగంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి.శ్రీధర్ బాబుతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ- పేర్కొంది. సినిమా షూటింగ్‌లకు పోలీసు, ఫైర్, మున్సిపాలిటీ- తదితర శాఖల అనుమతులన్నీ సింగిల్ విండో పద్ధతిలో అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. అనుమతులు పొందేందుకు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని భట్టి విక్రమార్క

మిగతావి 2లో

# ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

- శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి
- హైదరాబాద్‌కు పేరు తెచ్చేలి బోనాల నిర్వహణ
- అధికారులతో మంత్రులు పొన్నం, కొండా సురేఖల సమీక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్10:** నగరంలో ప్రసిద్ధి చెందిన ఆషాఢ పండుగ బోనాల ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్లఉ సమీక్షించారు. బోనాల పండుగ కోసం ప్రభుత్వం రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు- చెప్పారు. జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరు తున్నామన్నారు. భక్తులతో దురుసుగా

మిగతావి 2లో



## హైకోర్టులో హరీష్ రావుకు ఊరట


**- ఎన్నికల పిటిషన్‌ను కొట్టేసిన కోర్టు**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్10:** హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఊరట లభించింది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడ విట్‌లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, కాంగ్రెస్ నుంచి హరికృష్ణ, బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు అఫిడవిట్‌లో పూర్తి సమాచారం వెల్లడించకుండా రహస్యంగా ఉంచారని చక్రధర్ గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. దాన్ని కొట్టివేసింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్

మిగతావి 2లో

## పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా

**- జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమంలో పిసిసి చీఫ్**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్10:** పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించారని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. షాద్‌నగర్‌లో నిరసన కాలర్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగం పరిరక్షణే ధ్యేయంగా 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. దేశ సమగ్రతకు తూట్లు- పొడిచే విధంగా ప్రధాని, అమిత్ షాలు వ్యవహారిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధికారమే పరమావధిగా అధికారం లేకుంటే బ్రతకలేమన్న విధంగా బిజెపి నేతలు వ్యవహారిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ స్వలాభం కోసం బిజెపి నేతలు కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి దేశాన్ని విచ్చినం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దేశ విచ్చిన్న శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకు ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పిలుపు మేరకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్టు- ఆయన తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా చేసిన అభివృద్ధి గురించి చెప్పుకోలేని స్థితిలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. 400 సీట్లు- వస్తాయని నమ్మ బలికిన బిజెపి నేతలకు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెపారని అయినా వారిలో మార్పు రాలేదని ఆయన ఎద్దేవా చేశారు. పిసిసి కార్యవర్గంలో 70 శాతం మేరకు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చోటు- కల్పించి సామాజిక న్యాయానికి, మహిళలకు పెద్దపీట వేశామన్నారు.

# అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. థియేటర్లలో తినుబండారాల ధరలను నియంత్రించాలని అధికారులకు ఉపముఖ్య మంత్రి, మంత్రులు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఫిలిం డెవలప్‌మె ంట్ కార్పొరేషన్‌కు గతంలో ప్రభుత్వం కేటాయి ంచిన 50 ఎకరాల్లో ప్రస్తుతం నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో తెలపాలని కేబినెట్ సబ్ కమిటీ- ఆదేశించింది. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని తెలిపారు. ఈనెల 14న గద్దర్ ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ- సీఎం దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, హోం శాఖ ప్రత్యేక సీఎస్ రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టులో హరీష్ రావుకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ, రేవంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలని సూచించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని.. ప్రజాక్షేత్రం లో కాంగ్రెస్ నయవంచనను ఎండగట్టి తీరుతామని హెచ్చరిం చారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

# బస్ పాస్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్10:** సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆర్‌టిసి సంస్థ సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20 శాతం పెంపు వల్ల పేద ప్రజలపై పెను భారం పడుతుందని తక్కలపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టిసి బస్ పాస్ చార్జీలు పెంచి ఒక్కో ప్రయాణికుడిపై ప్రతి నెల రూ. 200 వందల నుంచి రూ. 300 భారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌టిసి బస్సుల్లో పేద మధ్య తరగతి ప్రజలు మాత్రమే ప్రయాణిస్తారని వారికి రాయితీలను ఇవ్వాల్సింది పోయి వారిపై భారం పెంచేలా చార్జీలు పెంచారని విమర్శించారు. కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ ప్రజలపై చార్జీల భారం మోపుతున్నరని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచితంగా ఆర్‌టిసి బస్సుల్లో కోట్లాది మందికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పుకుంటూ ఆర్‌టిసిపై జీవన ప్రయాణం కొనసాగించే వారికి ఆర్థిక భారం మోపుతూ చార్జీలు పెంచిందని అన్నారు. చార్జీల పెంపుపై ప్రభుత్వం, ఆర్‌టిసి సంస్థ పునరాలోచించాలని, పెంచిన చార్జీలను తగ్గించాలని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఆర్‌టిసిలో విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలని శ్రీనివాస్ రావు, మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# 14న గద్దర్ అవార్డుల వేడుక

**- ముస్తాబవుతున్న హైటెక్స్ వేదిక**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్10:** జూన్ 14న గద్దర్ అవార్డుల వేడుకను అంగరంగ వైభవంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దాదాపు కొంత విరామం తరువాత ప్రభుత్వ అందిస్తున్న తెలంగాణ గద్దర్ అవార్డులు అందుకో నుండడం పట్ల అవార్డుల విజేత లు, తెలుగు సినిమా ప్రముఖులు, తెలుగు సినిమా ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రతిభను గుర్తించి తగు రీతిలో సత్కరించబోతున్న తెలంగాణ ప్రభుత్వం మీద ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ఈ వేడుకను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు అత్యంత ఘనంగా జరిపించడానికి తగు ఏర్పాట్లు- చేయిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక వేడుకకు తెలుగు తారాలోకమంతా తరలి రాబోతు న్నారు. కొంత విరామం తరువాత సినిమా నటీనటులను, సాంకేతిక నిపుణుల ప్రతిభను ప్రోత్సాహించే సంప్రదాయ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మళ్లీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్‌ను ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024లో విడుదలైన ఉత్తమ చిత్రాలకు వాటిలో నటించి ఉత్తమ ప్రతిభను చూపిన నటీనటులకు, సాంకేతిక నిపుణులతో పాటు- 2014 జూన్ నుండి 2024 డిసెంబర్ 31 వరకు సెన్సారు జరుపుకున్న చిత్రాల్లో కూడా ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి ఇందులో భాగంగా అవార్డ్ ఇవ్వనున్నారు. ఇటీవల విజేతల జాబితాను కూడా ప్రటించారు. కాగా అపూర్వ వేడుక కోసం హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదిక సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది.




# ఢిల్లీలోనే మకాం వేసిన సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు- తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు- తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు- తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు- సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు- జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు-.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు- కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు- సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు- కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమానలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.

# మోడీ పాలనలో పేదరికం 11.28 శాతానికి తగ్గింది

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశంలోని అన్ని రంగాల్లో సమాన అభివృద్ధికి బాటలు పడ్డాయని తెలిపారు.కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలన 11 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా విజయవాడలో మంగళవారం జరిగిన సమావేశంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఈ 11 ఏళ్లలో మోడీ నేతృత్వంలో జరిగిన పురోగతి కారణంగా జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించామని పేర్కొన్నారు.**నీతి ఆయోగ్ రూపకల్పన మోడీ ఆలోచనే...** ప్రణాళికా సంఘం స్థానంలో నీతి ఆయోగ్‌ను తీసుకొచ్చి రాష్ట్రాల సమస్యలకు శాస్త్రీయమైన పరిష్కారం అందించేందుకు సమగ్రమైన వ్యవస్థతో నీతి ఆయోగ్ రూపకల్పన మోడీ ఆలోచనేనని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశంలో పన్నుల వ్యవస్థలో సంస్కరణల విషయంలో మోడీ ప్రత్యేక చొరవ తీసుకున్నారని గుర్తు చేశారు. అందుకే 2014కు ముందు 32 శాతంగా ఉన్న రాష్ట్రాల పన్నుల వాటాను 42 శాతానికి పెంచిన ఘనత కేంద్రంలోని ఎన్డీయే సర్కారుదేనని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్లధనంపై యుద్ధం ప్రకటించి, దీనిలో భాగంగా పెద్ద నోట్ల రద్దు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు. 2014లో 6.91 కోట్ల మంది పన్ను చెల్లిస్తుండగా, 2024-.25 నాటికి ఈ సంఖ్య 15.66 కోట్లకు పెరగడంతో పాటు మంది పన్ను చెల్లిస్తున్న వారి సంఖ్య 127 శాతం పెరిగిందని వెల్లడించారు. పీఎం కిసాన్ పథకం ప్రారంభించినప్పటి నుంచి 11 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.3.7 లక్షల కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో 19వ విడత కిసాన్ సమ్మాన్ నిధి కింద 9.8 కోట్ల మంది రైతులకు రూ.22 వేల కోట్ల నిధులు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఆహార ధాన్యాల ఉత్పత్తి ఏకంగా 3,310 లక్షల టన్నులకు పెరిగిందని చెప్పారు.**ప్రపంచ దేశాలకు రక్షణ రంగంలో మన సత్తా చాటాం...** దేశ భద్రతకు మోడీ నేతృత్వంలో అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు శత్రుదేశాలతో పాటు, ప్రపంచ దేశాలకు రక్షణ రంగంలో మన సత్తాను చాటిచెప్పే విధంగా అభివృద్ధి చెందామని వివరించారు. 2016లో ఉరి క్యాంప్‌పై ఉగ్రదాడి జరిగిన తర్వాత మన సైన్యం పాక్ ఆక్రమిత కశ్మీర్ లోకి ప్రవేశించి సర్జికల్ స్ట్రయిక్స్ చేసి, పాక్‌కు ముచ్చెమటలు పట్టించిందని తెలిపారు. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా బాలాకోట్లో ఎయిర్ స్ట్రైక్ చేసి, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన సంగతి వెల్లడించారు.**ఆయుష్మాన్ భారత్ పథకంలో నాణ్యమైన వైద్య సేవలు** ఆయుష్మాన్ భారత్ పథకం కింద దేశంలోని 50 కోట్ల మంది పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని కిషన్‌రెడ్డి అన్నారు. 75 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ 'ఆయుష్మాన్ భారత్' పథకం పరిధిలోకి తీసుకొచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించాలని ప్రధానమంత్రి సంకల్పించారని చెప్పారు. దేశంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు, మరుగుదొడ్లు నిర్మించేందుకు, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ.95 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ఆడపిల్లల సంఖ్యను పెంచి వారికి విద్యను చేరువ చేయాలనే సంకల్పంతో 'బేటీ బచావో-బేటీ పఢావో' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు. ఇంకా ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు.

# నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్‌ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు- సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు- చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

# బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి రాష్ట్రంలో రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టు-బడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. యువత మన ఆస్తి.. వారిలో నైపుణ్యాలు నింపేందుకు స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేశామని తెలిపారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల్లో చూపిస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'పెట్టుబడులు రావడం లేదు, కంపెనీలు పోతున్నాయి అనే విమర్శలకు ఇది కౌంటర్ అన్నారు. తెలంగాణకు వచ్చే పెట్టు-బడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యువతకు మరింత ఉపాధి లభించనుంది. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దు. పరిశ్రమల వాతావరణాన్ని డిస్టర్బ్ చేయొద్దు. భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో పెట్టు-బడులు తీసుకొస్తాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.

# రాహుల్ ఆశయాలను అనుసరిస్తున్న రేవంత్

**● ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్10:** కాంగ్రెస్ పార్టీలో హామీలు ఉండవని.. పనిచేసే వారికే పదవులు దక్కుతాయని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. అలాగే రాహుల్ విధానాలకు అనుగుణంగా సిఎం రేవంత్ పనితీరు ఉందన్నారు. ఆయన ఆలోచనలు ముందుకు తీసుకుని వెళు తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. హిమాయత్‌నగర్‌లో రూ.60లక్షలతో రోడ్డు పనులను దానం ప్రారంభించారు. అనంతరం ఆదర్శ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో 150 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు. సామాజిక న్యాయం పాటిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ విస్తరణ చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీ, బీసీలకు ప్రాధాన్యం కల్పించారు. రాహుల్‌గాంధీ ఆశయాలను రేవంత్ ముందుకు తీసుకెళ్తున్నారని దానం చెప్పారు. జీహెచ్‌ఎంసీ నుంచి మంత్రి పదవి వస్తుందా అన్న ప్రశ్నకు ఇంకా సమయం ఉందని.. వేచి ఉండాలని సూచించారు. నూతన మంత్రులుగా బాధ్యతలు స్వీకరించినవారికి దానం అభినందనలు తెలిపారు.

# ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు- విడుదల చేసింద న్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోన్మెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం జరగాలని కోరుకుంటు-న్నట్లు- మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ ఏడాది తొలి బోనం జూన్ 26న చారిత్రాత్మక గోల్కొండ కోటలో ప్రారంభం కానుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తర్వాత వరుసగా బల్కంపేట ఎల్లమ్మ, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు జరగనున్నాయి. బోనాల పండుగను రాష్ట్ర గౌరవానికి మారు పేరుగా మార్చేం దుకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 కోట్లు- కేటాయించింది. పండుగకు ముందు దేవాలయాల అభివృ ద్ధికి ఇవ్వబోయే చెక్కులను రెవెన్యూ మరియు ఎండోమెంట్స్ శాఖలు సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ, బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాలపై 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' సిద్ధం చేయాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వా దంతో బోనాల పండుగ విజయవంతంగా జరిగితే, ఇది హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకొస్తుంది అని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అందరూ బాధ్యతగా తమ పనిని నిర్వహించి, నృత్యాలు, ఊరేగింపులు, సంప్రదాయ వేడుకలతో బోనాలను ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు.

# విపత్తు నిర్వహణ హైడ్రాకు అప్పగింత

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్10:** విపత్తు నిర్వహణ అంతా ఒకే గొడుగు కింద ఉండాలని ప్రభుత్వం ఆదేశించిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. వర్షాకాలం అత్యవసర బాధ్యతల అప్పగింతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. జీహెచ్‌ఎంసీ పరిధి మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లను హైడ్రాకు అప్పగించినట్లు- చెప్పారు. హైదరాబాద్‌లో 300 ప్రాంతాల్లో వరద నీరు నిలుస్తోంది. మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లపై గతంలో పర్యవేక్షణ ఉండేది కాదు. వరద నీరు.. చెరువులు, నాలాల్లోకి మళ్లించే వ్యవస్థ సరిగా లేదు. వరద నీరు నిలిచే ప్రాంతాల్లో ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేశాం. ఈ ఏడాది వర్షాకాలంలో సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని రంగనాథ్ పేర్కొన్నారు.

## వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను వెంటనే ఇవ్వాలి

- ఏఐపీకేఎంఎస్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ముంజంపల్లి వీరన్న



**తొలి అక్షరం/కేసముద్రం జూన్ 10:** జూన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలకు 12000 ఇచ్చి ఆదుకుంటామని ఇచ్చిన హామీ అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ముంజంపల్లి వీరన్న కోరారు. సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూన్ 1 నుండి 15 వరకు తాసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నా ఫికెటింగ్ చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు కేసముద్రం మండల కేంద్రంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీ అమలులో భాగంగా వ్యవసాయ కూలీలకు 12000 ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు.. తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్టుగా వ్యవసాయ కూలీలను గుర్తించేందుకు అందుకు గ్రామసభలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని కోరారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 10 లక్షల కోట్లు కేటాయించి రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్ల పరిష్కారానికి మండల కేంద్రాలలోని తహసిల్దార్ కార్యాలయాల ముందు పికటింగులు ధర్నాలు నిర్వహిస్తున్నామని దీనికి వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం( ఏఐపీకేఎంఎస్) జిల్లా ఉపాధ్యక్షులు ఆవుల కట్టయ్య,జిల్లా నాయకులు పెరుమాండ్ల జానకి రాములు తోపాటు కొమురయ్య వెంకన్న రామచందర్ సుందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించిన అధికారులు

- పేదల కల నెరవేరింది





**తొలి అక్షరం/కేసముద్రం జూన్ 10:** మహబూబాద్ జిల్లా కేసముద్రంలోని కాట్ర పల్లి గ్రామంలో సంబంధిత హౌసింగ్ ఏఈ అభినయ్ మరియు పంచాయతీ సెక్రటరీ చీకటి రమ్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు హక్కు పత్రాలు అందజేసి ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. గ్రామ ప్రజలు పాల్గొని ఎస్సీ కాలనీలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సందేపాక సంధ్య భర్త ప్రభాకర్ కు ఇందిరమ్మ ఇండ్ల హక్కు పత్రాన్ని అందుకున్నా రు గృహ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం తో ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఈ రాష్ట్రంలోని నీరు పేద ప్రజలకు కనీసం ఉండటానికి ఇల్లు లేక సొంత ఇంటి కల నెరవేర్చక పోవడం వలన ఎన్నో ఇబ్బందులు పడుతుండగా ఈ రాష్ట్ర ప్రజల స్థితిగతులు చూసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ము ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చిందని వారు కొనియాడారు. గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్వాయి వెంకట్ రెడ్డి సిరికొండ మల్లయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పుట్ట ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చాగంటి యాదగిరి జల్లే యాకాంబరం ఎస్సీ కాలనీ పెద్దమనిషి జల్లే జాన్సన్ కాలేపాక సహదేవ సునీల్ గ్రామపంచాయతీ సిబ్బంది, బాదావత్ బాల్య గుండెపాక మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## అభిమానులే కొండంత. బలం.. బలగం.!!

- నా జీవితం ప్రజాసేవకే అంకితం.
- డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్.
- ఘనంగా బాలాజీ నాయక్ జన్మ దిన వేడుకలు..

**తొలి అక్షరం/నెల్లికుదురు/జూన్ 10:** అభిమానం అనేది డబ్బులతో వచ్చేది కాదు,గుండెలనుండి రావాలి,అనడానికి డిసిసి ఉపాధ్యక్షులు, పి ఎ సి ఎస్ డైరెక్టర్,బాలాజీ నాయక్ అంత జన బలం కొండంత బలం,నాజీవితం ప్రజా సేవకే అంకి తం,అభిమానులే నా బలం బలగం అని డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ స్పష్టం చేశారు. మంగళ వారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అభిమానులు,కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తల మధ్య జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహించారు.భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్ ఆధ్వర్యంలో నాయకులు,అభిమానుల మధ్య టపాసులు పేల్చి స్వీట్లు పంచి కేక్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిసిసి ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, బాలాజీ నాయక్ సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, పేద ప్రజలకు తన వంతుగా వివిధ రూపాలల్లో సహాయాన్ని అందిస్తున్నారని,బాలాజీ నాయక్ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసేవకై పరితపిస్తూ ఉంటారని, ఇలాంటి సేవ గుణం ఉన్న ప్రజా నాయకుడు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని వివిధ హోదాలలో భగవంతుడు ప్రజలు ఆశీర్వదించాలని ఆశిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, ఏ ఎంసి డైరెక్టర్ గుగులోత్ భాస్కర్ నాయక్, పిఏసిస్ డైరెక్టర్ రావుల సతీష్, మౌనెందర్, ఇట్టే దేవేందర్ రెడ్డి,దాసరి ప్రకాష్, చెన్నబోయిన శ్రీనివాస్,మాదరి ప్రశాంత్,రాజు యాదవ్, సమరం, లింగమూర్తి యాదవ్ సతీష్, శ్రీను,గుగులోత్ సురేష్,సాయి,నర్సయ్యపాల్గొన్నారు.



## బొమ్మకల్ సబ్ స్టేషన్ సేవలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- అదనంగా బిగించిన ట్రానపార్మర్స్
- ప్రారంభించిన సూపరేండెంట్ నరేష్, ఇంజనీరు మధుసూదన్





**తొలి అక్షరం/పెద్దవంగర జూన్ 10:**మండలంలోని బొమ్మకల్ గ్రామంలో అధిక లోడు అధిగ మించుటకు గాను, రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా అందజేయుటలో భాగంగా బొమ్మకల్ సబ్ స్టేషన్ లో అదనంగా 5 MVA ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించడం జరిగింది. దీనికి సంబంధించిన బ్రేకర్ కూడా ప్రారంభించడం జరిగింది వీటి విలువ దాదాపు ఒక కోటి పది లక్షలు ఉంటుంది.అన్నారు రైతులందరూ తమ వ్యవసాయ బోర్లను మీ సేవలో డిడి చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలని మరియు ప్రతి ఇంటికి విద్యుత్ మీటర్ అమర్చుకో నీ ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్ల లోపు గృహజ్యోతి పథకాన్ని వినియోగించుకోవాలని మహబూబాబాద్ ఎస్ ఈ నరేష్ కోరారు వ్యవసాయ బోర్లకు తప్పకుండా కెపాసిటర్ అమర్చుకొనుట ద్వారా ట్రాన్స్ఫార్మర్ పై భారం పడకుండా ఉండడమే కాక మోటార్ యొక్క సామర్థ్యాన్ని పెంచుతు oదని తెలిపారు. గ్రామాలలో అధిక లోడు ఉన్న ట్రాన్స్ఫార్మర్లను గుర్తించి ట్రాన్స్ఫార్మర్లను పెట్టడం లేదా ట్రాన్స్ఫార్మర్ యొక్క సామర్థ్యాన్ని పెంచడం జరుగుతుందని తద్వారా వినియోగదారులకు నిరంతర సరఫరా అందజేయడమే లక్ష్యంగా ఉన్నామని తెలిపారు గృహ వాణిజ్య విద్యుత్ వినియోగదారులు తప్పకుండా తమ బిల్లులను ఆన్లైన్లో చెల్లించి విద్యుత్ సంస్థకు తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ జిల్లా సూపరేండెంట్ ఇంజనీర్ నరేష్. డివిజన్ ఇంజనీర్ మధుసూదన్. డి ఈ ఎం ఆర్టీ సునీతదేవీ. ఎ ఈ లు రమేష్ ఎ డి లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అర్హులకు సంక్షేమ పథకాలు కేటాయించాలి..

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వరిపల్లి వెంకన్న.



**తొలి అక్షరం/నెల్లికుదురు/జూన్ 10:** ప్రజా ప్రభుత్వంలో అర్హులకు సంక్షేమ పథకాలను అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మునిగలవీడు గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నీలం శ్యామల అధ్యక్ష వహించిన మహాసభకు వరిపల్లి వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వికలాంగులకు కొత్త పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన 4000 పెన్షన్ 6000 గాను హామీ ఇచ్చి నీటి కూడా అమలు చేయకపోవడంతో ప్రజలను మోసం చేయడమేనని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నేడు స్థానిక ఎలక్షన్లను దృష్టిలో ఉంచుకొని కొత్త పథకాలను ప్రజల వద్దకు తీసుకురావడం ప్రజలను మోసం చేయడమేనని ఎద్దేవాచేశారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఎస్ కే రఫీ సాయ కార్యదర్శి గా ఉప్పరబోయిన లక్ష్మణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బైసా స్వామి సహాయ కార్యదర్శి తూటి వెంకటరెడ్డి, చిర్ర వెంకటేశ్వర్లు గౌడ్ ఎస్ కే రఫీ, దస్తగిరి, జనార్ధనచారి,నీలం సత్తయ్య,లక్ష్మణ్, ఈ వెంకటయ్య మల్లేష్ శీను తదితరులు పాల్గొన్నారు.

## మాతృ మరణాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 10:** మంగళవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మాతృ మరణాల నివారణపై జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు సంబంధిత సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గర్భస్థ స్త్రీ శిశు మరణాలను తగ్గించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు, వైద్య చికిత్స నిమిత్తం వచ్చే వారికి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా సబ్ సెంటర్ల వారిగా వివరాలను గర్భిణీ స్త్రీల వివరాలు సేకరించాలని ప్రభుత్వ సూచనల ప్రకారం ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు, వారికి కావలసిన వైద్య సూచనలు సలహాలు అందిస్తూ హై రిస్క్ కేసులు ఉన్నట్లు అయితే సంబంధిత ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు రిఫర్ చేయాలన్నారు, వారు ఇచ్చే సూచనలు, మందులు వాడుతున్న విషయాన్ని సరి చూసుకోవాలన్నారు,మెటర్నల్ మరణాలు జరగకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉంటూ జిల్లాలో వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు, ఈ సమావేశంలో డాక్టర్ రవి రాథోడ్ డిఎం అండ్ హెచ్ ఓ, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ప్రమీల రావు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గూడూరు సూపర్డెంట్ డాక్టర్ వీరన్న హెచ్ ఓ డి ప్రొఫెసర్ గానకాలజిస్ట్ డాక్టర్ శ్రీవిద్య, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సారంగపాణి డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ శ్రవణ్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ సురేష్ డాక్టర్ మౌనిక డాక్టర్ జ్వేలిత డాక్టర్ విరాజిత డాక్టర్ ప్రవీణ్, ఓబిలిశెట్టి రామకృష్ణ, అనిల్, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్స్ సిస్టర్లు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.




## అదనపు కలెక్టర్ వీరబ్రమ్మా చారికీ జన్మదిన శుభాకాంక్షలు

- తెలిపిన పెద్దవంగర మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య



**తొలి అక్షరం/పెద్దవంగర జూన్ 10:** జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరబ్రమ్మాచారి ని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసినారు వారితో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వాహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ఎస్సీ బీసీ ఎస్టీ మైనార్టీ చిన్న సన్నకారు రైతులు కొన్న ప్రభుత్వం పంపిణీ చేసిన ఇనం,పంచారై,పోరంబోకు భూములకు పట్టాలు చేసుకోవటానికి ఈ సదస్సులలో దరఖాస్తులు స్వీకరించటం లేదు. ఇట్టి పెద రైతులు కొన్న భూములను,పట్టాలు చేసుకొనుటకు అవకాశం కల్పించాలని వారిని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ విద్యకమిటి చైర్మన్ ఆకుల వెంకన్న. పాల్గొన్నారు.

## కుంభం అనిల్ కుమార్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 10:** రామన్నపేట మండల కేంద్రంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రవేట్ కార్యక్రమానికి విచ్చేసిన నందుకు రామన్నపేట పట్టణ కాంగ్రెస్ తరపున ఆయన శాలువా కప్పి సన్మానించినారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ మండల కాంగ్రెస్ నాయకులు వనం నరసింహ కేశవ్ దాస్ వెంకటేశం గొలుసుల ప్రసాద్ మహమ్మద్ రిజ్వాన్ మచ్చ గిరి మొహమ్మద్ ఆరిఫ్ లవణం సాయి కందుల శివ నంగునూరి విజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్ధిక సాయం అందజేత



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 10:** రామన్నపేట మండల కేంద్రానికి చెందిన మేడి శ్రీనివాస్ మంగళవారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న గరిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గరిక సత్యనారాయణ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారుఅలాగే నీటిపారుదల కార్యనిర్వాహక రిటైర్డ్ ఇంజనీర్ బొడ్డు సురేందర్ రావు (సాలయ్య) 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసినారుమేడి శ్రీనివాస్కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం

- ముఖ్య అతిధిగా విచ్చేసిన టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్10:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ లో జరుగుతున్న జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన టి పి సి సి మహేష్ కుమార్ గౌడ్ కి ఘన స్వాగతం పలికిన కేశంపేట మాజీ జడ్పీటీసీ తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి మరియు మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన రామన్నపేట ఎంపీడీవో యాకూబ్ నాయక్

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 10:** రామన్నపేట మండలంలో ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడత పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన ఉత్తటూర్ గ్రామంలో 87 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయి. 400 నుండి 600 చదరపు అడుగులలోపు ఇల్లు నిర్మించాలనే నిబంధనల మేరకు అధికారులు 62 ఇళ్ల నిర్మాణాలకు ముగ్గు పోశారు.ఇందులో 36 ఇల్లు బేస్మెంట్ వరకు,6 ఇల్లు పై కప్పు వరకు పూర్తయినవి. బేస్మెంట్ వరకు పూర్తయిన 28 లబ్ధిదారులకు 1 లక్ష రూపాయల చొప్పున, పైకప్పు గోడల వరకు పూర్తయిన వారికి 2 లక్షల చొప్పున ప్రభుత్వం బిల్లులు చెల్లించింది. ముమ్మరంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన రామన్నపేట ఎంపిడిఓ యాకుబ్ నాయక్ గారు లబ్ధిదారులకు నిబంధనల మేరకు ఇల్లు త్వరితగతిన నిర్మించాలని సూచించడం జరిగింది మరియు ఇసుక సరఫరా అంశాలను పర్యవేక్షన చేశారు. లబ్ధిదారులు వారి సొంతింటి కల నెరవేరుతుండడం, బిల్లులు వెంటవెంటనే రావడం సంతోషంగా ఉందని తేలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన నెక్కొండ మాజీ జెడ్పిటిసి బక్కి కవిత – అశోక్ నెక్కొండ మండలం బంజరుపల్లి గ్రామానికి చెందిన ఐదుగురికి సుమారు ఒక లక్షల 50 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులు నెక్కొండ మండలం మాజీ జెడ్పిటిసి బక్కి కవిత – అశోక్ చేతుల మీదగా ఇరువురికి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. బంజరపల్లి గ్రామ పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ర రాజు, మాజీ ఎంపీటీసీ జలగం వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బక్కి నరేష్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నాల స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంద ఉపస్వామి,కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ధైద రవీందర్‌కి హృదయపూర్వక శుభాకాంక్షలు



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 10:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి కొత్తగా నియమితులైన ప్రధాన కార్యదర్శులలో, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందినసీనియర్ కాంగ్రెస్ నాయకులు ధైద రవీందర్ నకిరేకల్ నియోజకవర్గం లోని అన్ని మండలాలను అన్ని గ్రామాలను లోని కాంగ్రెస్ పార్టీ నాయ కులను కార్యకర్తలను పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అందరికీ నేనున్నాను ధైర్యాన్ని చెప్పిపార్టీ కోసం పని చేసినందుకు గుర్తింపు పొందారు.ఈ నియామకం పార్టీకి బలాన్నిస్తుంది మార్గదర్శకుడిగా మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాము. గట్టు నరేందర్ మహారాజ్ యువజన కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు – రామన్నపేట

## సీఎం రిలీఫ్ ఫాండ్ చెక్కుల అందచేత ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

**తొలి అక్షరం/జిల్లెడుచౌదరిగూడెం, జూన్ 10:** రంగారెడ్డి జిల్లా జిల్లెడుచౌదరిగూడెం ఎదిర గ్రామ వాసులు రాపోల్ రాజు కి సీఎం రిలీఫ్ పౌండ్ చెక్కు నవీన్ అన్న చేతుల మీదుగా ఇప్పించడం జరిగింది. ఇందులో భాగంగా ఎదిర గ్రామ బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ సత్య ప్రమోద్ రావు ఎదిర గ్రామ అధ్యక్షులు జోగు రాములు, ఈడీగి శ్రీనివాసులు, బాసు గిరి, గొడుగొనిపల్లి నర్సింలు, జోగు యాదయ్య, గడ్డమీది శేఖర్, ఈడీగీ శివ ప్రసాద్, మరియు గొడుగొనిపల్లి భాస్కర్ పాలొగొన్నారు.



## జర్నలిస్టుల అక్రమ అరెస్టులను ఖండించిన జర్నలిస్టు సంఘాలు..

● అంబేద్కర్ సెంటర్లో వివిధ సంఘాలు పార్టీల నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన సెగ...



**తొలి అక్షరం/కేసముద్రం జూన్ 10:** సాక్షి సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ రావు అక్రమ అరెస్టు, ఏపీలో సాక్షి కార్యాలయాలపై దాడులను నిరసిస్తూ మంగళ వారం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్లో టి యు డబ్ల్యూ (ఐ జేయూ), వివిధ పార్టీల, సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐజేయూ రాష్ట్ర నాయకులు బండి సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి . వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే అని వాక్ స్వాతంత్యని కాలరాయడం దుర్మార్గపు చర్యని, ఏపీలో సాక్షి కార్యాలయాలపై దాడి చేయడం, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. ఈ కార్యక్రమంలో దూది కట్ల రామాచారి సుందర్ వెంకన్న,బొబ్బల యాకుబ్ రెడ్డి , శ్రీనివాస్, ధర్మచారి ,వెంకటేష్,వివిధ సంఘాల నాయకులు జర్నలిస్టులు పాల్గొన్నారు,

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సబ్ యూనిట్ ఆఫీస్‌లో సమీక్ష సమావేశం

● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్...



**తొలి అక్షరం మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 10:** సీజనల్ వ్యాధుల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజారోగ్య పరిరక్షణకు సంబంధించి జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్, సబ్ యూనిట్ ఆఫీసర్లతో,ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్లు, టైఫాయిడ్ మొదలైన వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి మండలంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని, నిల్వ నీటి నిల్వలు లేకుండా చూడాలని, బ్లీచింగ్ పౌడర్, గ్యాంబూషియా చేపల వాడకంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు.అలాగే, తాగునీటి మైనార్టి పరీక్షలు, ఫీవర్ సర్వేలు, హెల్త్ క్యాంపులునిర్వహించాలన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో ఔషధాలు, పరీక్షలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రులు కూడా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని చెప్పారు.ఇంతే కాక, ఆయా మండల వైద్యాధికారులు ప్రతి వారానికి నివేదికలు పంపించాలని, అత్యవసర పరిస్థితుల్లో తక్షణం స్పందించేలా రెస్పాన్స్ టీమ్స్ సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్లు, వడ్డ బోయిన శ్రీనివాస్, రామకృష్ణ, హెచ్ఈఓ కేలన్ స్వామి, రాపిడ్ రెస్పాండ్ స్టీమ్ హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం, కె వి రాజు హెల్త్ ఎడ్యుకేటర్, వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పేదింటోడి సొంతింటి కళ నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

● అర్హులందరికి దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను అందిస్తాం

● బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్


**తొలి అక్షరం/నరసింహుల పేట జూన్ 10:** సొంతింటి కళ ప్రజా ప్రభుత్వం ద్వారానే నెరవేరుతుందని మన ప్రియతమా నాయకులు డోర్నకల్ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో అర్హులందరికి దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని, మంగళవారం మండలంలోని కొమ్ములవంచ.గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ . మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలం తర్వాత నివాసం లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టడం హర్షనీయమన్నారు. పేదింటోడి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యం అవుతుందని గత ప్రభుత్వ పాలకుల నిర్వాకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని రూ.5 లక్షలతో నిరుపేదల సొంతింటి కళ నెరవేర్చే ఏకైక లక్ష్యం ఇందిరమ్మ ఇండ్ల పథకమని ఆయన తెలిపారు. గత పాలకులు నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్రూమ్ కూడా నిర్మించలేక పోయారన్నారు. నాటి బిఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పి మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేశారని తప్పుడు ప్రచారాలతో నేడు ప్రజలను మభ్యపెట్టాలని బిఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు దశల వారీగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుటకు సిద్ధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మైదం మల్లయ్య. రైతు ఆత్మ కోఆర్డినేటర్ మైదాం వీరయ్య. తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న చాంద్ సార్

● తెలంగాణ ఉద్యమకారుడు గాదె మధు(హోం గార్డ్) మృతి చాలా బాధాకరం ● తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఎస్.కె చాంద్





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 10:** రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన గాదె మధు గుండెపోటుతోమృతి చెందడం చాలా బాధాకరం తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నాడు కెసిఆర్తెలంగాణ జేఏసీ ఏ పిలుపు ఇచ్చిన గాదె మధు ముందుండి పోరాటం చేసేవారు అని వృత్తిరీత్యా తాను హోంగార్డు విధులు నిర్వహిస్తున్న నాడు ఉన్న ఏపీ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులపై ఉస్మానియా విద్యార్థులపై జరుగుతున్న లాటి చార్జీలను చూసి చలించిపోయి తనకు తెలంగాణ ముఖ్యమని ఉద్యోగస్తులతో రామన్నపేట నుంచి చర్లపల్లి వరకు అన్ని రకాల ఉద్యోగస్తులను కలుపుకొని జేఏసీ ఏర్పాటు చేసి ప్రతి పోరాటం ముందుండి చేసేవారు అని అదేవిధంగా గ్రామంలోని యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ప్రాణం పోయినా సరే విద్యను మరువకూడదని ఉన్నత చదువులు చదివి గొప్ప ఉద్యోగాలు పొందాలని ప్రతిరోజు తన స్నేహితులకు గ్రామస్తులతో తోటి ఉద్యమకారులతో చర్చించేవారు ఇంత మంచి మనస్తత్వం ఉన్న గారే మధు యొక్క అకాల మరణం చాలా బాధాకరమని వారి కుటుంబాన్ని విధి రోడ్డున పడేయడం చాలా బాధాకరమైన విషయం అని తెలిపినారు అనంతరం గాదె మధు మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన కుటుంబంలో ఉన్న చిన్న పిల్లలను దగ్గరకు తీసుకొని కండ్ల నిండా కన్నీళ్లు తెచ్చుకొని వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ చాంద్ సార్మానవత్వం చాటుకుని వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినారు తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరినారుఈ కార్యక్రమంలో గంగాపురం యాదయ్య ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ సిపిఐ జిల్లా నాయకులు ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్ ఉద్యమ నాయకులు ఎండి యాకుబ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

● ప్రొఫెసర్ జె,భార్గవి,డాక్టర్ వై అర్చన కారుణి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం నుండి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. జె.భార్గవి మరియు డా. వై. అర్చన కారుణి, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నాగారం గ్రామం నెక్కొండ మండలం లో నిర్వహించారు. కాగా శాస్త్రవేత్తలు రైతులని ఉద్దేశించి 6 అంశాలపైన మాట్లాడారు. వాటిలో ముఖ్యంగా యూరియా ని తగ్గించి వాడడం తద్వారా సాగు ఖర్చును తగ్గించుకోవడం అవసరం మేరకు సిఫారసు చేసిన రసాయన పురుగుమందులను వినియోగించడం, ద్వారా నేలతల్లి ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు.విత్తనాలు పురుగుమందులు కొనుగోలు చేసిన అనంతరం రసీదును భద్రపరచుకోవాలని తెలిపారు నీటిని ఆదా చేసే యాజమాన్య పద్ధతుల పైన సూక్ష్మ బిందు సేద్యం వరిలో ,ఆరుతడి పద్ధతి మరియు ఇతర పద్ధతుల గురించి వివరించారు పంట మార్పిడి చేసి నేల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని తెలిపారు. పప్పు జాతి పంటలతో పంట మార్పిడి చేయడం. వలన యూరియా వినియోగాన్ని తగ్గించవచ్చు, అని తెలిపారు.రైతులు పంట పొలాల లో గట్లపైన ఖాళీ స్థలంలో చెట్లను పెంచి అదనపు ఆదాయాన్ని పొందడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్.అఖిల్, రైతులు, విద్యార్థులు హిమబిందు మరియు తరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల ఇంటి కళకు సహకారం: పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి

**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల సహకారం అవుతుందని,పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. పిట్ట కాయల్ బోడు తండ, సీతారాంపురం,గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు .అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. పేద ప్రజల సంక్షేమమే గేయంగా పనిచేసిన ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, సూర్య భానోత్, వీరన్న,భీమన్న, కొండల్ రెడ్డి,జక్కుల రాజు,కోల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం బడి ముద్దు ప్రైవేటు బడికి వద్దు , బడిబాట గ్రామసభ

● మండల విద్యాశాఖ అధికారి రత్నమాల

తొలి అక్షరం/నెక్కొండ జూన్ 10: వరంగల్ నెక్కొండ మండల కేంద్రంలో బడిబాట గ్రామసభ పాఠశాలల పునఃప్రారంభానికి ముందే ప్రతి సంవత్సరం పాఠశాల విద్యాశాఖ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే కార్యక్రమం చేపడుతూ వస్తున్నది. అందులో భాగంగా 2025 -26 విద్యా సంవత్సరానికి గాను బడిబాట కార్యక్రమమును ఈనెల ఆరవ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహించాలని సూచించినది. అందులో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద ఆదేశానుసారం మండల కేంద్రంలో గ్రామసభ ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి రత్నమాల అధ్యక్షత వహించిన, ఈ కార్యక్రమానికి నెక్కొండ మండల తహసిల్దార్ రాజకుమార్, పాల్గొని మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు.అదేవిధంగా వారి పిల్లలను ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివించినట్లయితే పై తరగతుల విద్య ఉచితంగా



లభిస్తుందని,దీనివల్ల తల్లిదండ్రులు వారు సంపాదించే డబ్బులు ఆదా అవుతాయని,ఈ డబ్బులను పిల్లల భవిష్యత్ అవసరాలకు ఉపయోగించుకోవచ్చు అని,సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం, రెండు జతల యూనిఫాం, అదేవిధంగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చే డిజిటల్ పాఠాలు బోధించడం.వంటి సదుపాయాలు పొందవచ్చని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులు లేకపోతే పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉందని మన వెనుక వచ్చే తరాలకు ఉచిత విద్య అందించడం కష్టమవుతుందని,కావున సమాజ సభ్యులు మహిళా



సంఘాలు యువజన సంఘాల నాయకులు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు బాధ్యతగా ప్రభుత్వ పాఠశాలలో పిల్లల నమోదు పెంచి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు, ఏపిఎం శ్రీనివాస్,మరియు ఏపీవో జాకబ్ అంగన్వాడి సూపర్వైజర్లు భాగ్యలక్ష్మి నజీమా అంగన్వాడి కార్యకర్తలు మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు మరియు మహిళా గ్రూప్ సభ్యులు అదేవిధంగా ఉపాధ్యాయులు లక్ష్మణ్ వినయ్ కుమార్ ఉప్పలయ్య వెంకటేశ్వర్లు నరసయ్య, ఐలయ్య,రంజిత్ కుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓ ఉద్యమకారులారా మీ మరణం వృధా కాదు



తొలి అక్షరం/రామన్నపేట జూన్ 10: తెలంగాణ తోలి,మలి దశ ఉద్యమం లో ఎందరో అసుభాసినారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ ప్రజల బతుకులు బాగుపడతాయని ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమనిమించిన ఉద్యమకారుల పరిస్థితి చాలా దయనీయమైనంగా మారిందని మనం తెలుసుకోవాలి. ప్రభుత్వ ఫలాలు అందుతాయని ఎదురుచూసిచూసి కాలం చేస్తున్నారు కావున మనం ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించాం ఇప్పుడు సామాజిక తెలంగాణ కోసం ఉద్యమించాలి.అప్పుడు సంపూర్ణమైన తెలంగాణ ఏర్పడినట్టు.కావున మరో ఉద్యమానికి నాంది పలకాల్సిందే. 60 సంవత్సరాలలో ఎవరు సాధించ లేని ఘనత మన మలిదశ తెలంగాణ ఉద్యమకారులం సాధించాం.తోలి దశ ఉద్యమం లో ఎందరో తెలంగాణ కోసం పోరాడినవాళ్ళు తెలంగాణ ను సాధించలేకపోయారు.మలిదశ ఉద్యమకారులమైన మనం పోరాడి తెలంగాణ ను తేచ్చుకున్నాం.కాబట్టి మనం ప్రభుత్వ ధృష్టీ చేరేలా ఉద్యమిద్దాం..... జైతెలంగాణ జైజై తెలంగాణ ఇట్లుదామరోజు వీరాచారి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్రం ఫోన్:7382453248.

# పాతవారికే కాంగ్రెస్ పార్టీ పట్టం

● కొత్తవారి ఆశలు గల్లంతే: కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తార సింగ్





తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 10: కాంగ్రెస్ పార్టీ కోసం 10 సంవత్సరాలనుండి రాత్రింబవళ్లు కష్టపడి పార్టీ జెండా మోసి పార్టీ కొరకు అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకే కాంగ్రెస్ పార్టీ పెద్దపిట వేస్తుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తార సింగ్. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధ్యర్యంలో జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమం స్థానిక ఇడెన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జి తార సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి తార సింగ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థగత ఎన్నికల కొరకు ఇప్పటినుంచే మండలాల వారీగా టీమ్ లుగా ఏర్పడి ప్రజల్లోకి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలియజేసి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో 10 సంవత్సరాలనుండి పార్టీ లో కష్టపడిన వారికే పార్టీ పెద్దపిట వేయబోతుందని తెలిపారు. పార్టీ కోసం జెండా మోసి ఎన్నో ఏండ్లుగా కష్టపడుతున్న కార్యకర్తలే పోటీకి అర్హులని వారే అప్లికేషన్స్ నింపి ఎమ్మెల్యే గారికి ఇవ్వాలని అందులోనుంచే ముగ్గురు కార్యకర్తలను ఎంపిక చేసి టీపీసీసీ అధ్యక్షుల వారికీ పంపి ఫైనల్ చేస్తామని అన్నారు. ఇక కొత్తగా వచ్చిన వారు పార్టీ కొరకు కష్టపడాలని వారికి రాబోయే రోజుల్లో పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు.

# ఝాన్సమ్మకు ఘన స్వాగతం పలికిన మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ నెమరుగోమ్ములు ప్రవీణ్ రావు

● టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్‌గా నియామకానికి సంబరాలు



పెద్దవంగర జూన్ 10(తొలి అక్షరం): టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ గా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి నియమితులవడంపై జిల్లా వ్యాప్తంగా విజయోత్సవాలు చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారితో కలిసి నెల్లుట్ల క్రాస్ వద్ద చేరుకున్న ఝాన్సమ్మకు నాయకులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.వందలాది వాహనాలతో ఊరేగింపు కొనసాగగా, జనగామ నుండి పాలకుర్తి వరకు అడుగడుగున స్వాగతం పలికారు. పూల వర్షం, డి జె సప్పులతో డాన్స్ లతో కార్యకర్తలు సంబరాలను అంబరాన్నంటించారు. పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ నినాదాలతో ప్రాంగణం మార్మోగిపోయింది. ప్రవీణ్ రావ్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పదవి కల్పించిన పార్టీ అధిష్టానానికి హృదయపూర్వక ధన్యవాదాలు. తెలిపారు నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడుతుంది," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ నెమరుగోమ్ములు ప్రవీణ్ రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్. ప్రాథకార్యదర్శి పొడిశెట్టి సైదులు. యాత్ కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి శతీష్. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్. మాజీ ఎఫ్ ఎసిఎస్. డైరెక్టర్. బానోత్ వెంకన్న.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిరంచెట్టి మల్లేష్. కార్యకర్తలు, మహిళా నేతలు, యువజన శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శిగా రచ్చ పల్లవి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 10: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రానికి చెందిన రచ్చ పల్లవిని యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నారు . ప్రస్తుతం ఆమె ఆత్మకూరు(ఎం) మండల మహిళా సమాఖ్య అధ్యక్షురా లుగా కొనసాగుతున్నారు . ఈ సందర్భంగా రచ్చ పల్లవి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మహిళా సమాఖ్య అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు



# ఫోటోగ్రాఫర్స్ నూతన కమిటీ ఎన్నిక... కొమ్ము మధు



తొలి అక్షరం/నర్సింహులపేట . జూన్ 10: నర్సింహులపేట మండల ఫోటో , వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గమును మానుకోట జిల్లా ఫోటో , వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట సుభాష్ ఆధ్వర్యంలో నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా కొమ్ము మధు, ప్రధాన కార్యదర్శిగా పంజా సుమన్,కోశాధికారిగా చిర్ర శ్యామ్ కుమార్ ను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన జిల్లా అధ్యక్షులు తోట సుభాష్ నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గం పరస్పరముగా సహకరించుకొని ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉన్నతికై పాటుపడాలని కోరారు. తదనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు,మాజీ అధ్యక్షులు పాము వెంకటేష్ ను మాజీ కార్యవర్గం ను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కోశాధికారి కడుదుల రవీందర్,జిల్లా వర్కింగ్ ప్రెసిండెంట్ షేక్ పక్రుద్దీన్,జిల్లా కుటుంబ భరోసా ఇంచార్జి సింగంశెట్టి బాబురావు,జిల్లా సహాయ కార్యదర్శులు మోడెమ్ సోమేశ్,కడారి వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు ఏరుకొండ సాయి, దంతాలపల్లి మండల కోశాధికారి యం, డి ఇమామ్,సీనియర్ ఫోటోగ్రాఫర్స్ చామకూరి రాంబాబు, సంతోష్, నర్సింహులపేట మండల ఫోటోగ్రాఫర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# అగ్గునూరి బస్వం జన్మదినం మా అందరికీ శుభ దినం

● ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అగ్గునూరి బస్వం జన్మదిన వేడుకలు ● జన్మదిన వేడుకలు నిర్వహించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య, 24 వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ ఇంజమూరి గోపాల్ ● జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పాల్గొన్న పలువురు కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు



తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 10: అగ్గునూరి బస్వం జన్మదినం మా అందరికి శుభదినం అంటూ జన్మదిన వేడుకలను పలువురు కాంగ్రెస్ నాయకులు 24వ వార్డులో ఇంజమూరి గోపాల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అగ్గునూరి బస్వం జన్మదినం సందర్భంగా 24వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ ఇంజమూరి గోపాల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య ఆధ్వర్యంలో అగ్గనూరి బస్వంకు శాలువాలతో సన్మానం జరిపి కేక్ కట్ చేయించి ఆయనకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరమశివుని ఆశీస్సులతో ఆయన జీవితం అద్భుతంగా సాగాలని,



కృపాకటాక్షాలతో రాజకీయ అభివృద్ధిలో ఎదగాలని, మరింత ఉన్నత పదవులు సాధించాలని, భగవంతుని అనుగ్రహంతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని జన్మదిన వేడుకలకు విచ్చేసిన వారందరూ ఆకాంక్షించారు. అగ్గనూరి బస్వం జన్మదిన వేడుకలకు టాప్పన్ వెంకటేష్, ఆర్ఎన్ రాజు, డిస్కో శ్రీనివాస్, షాబాద్ మదన్ సెట్, కాంగ్రెస్ నాయకుడు పెంటయ్య, ఆకుల వీరేశం, నీరటి వాసు, పోలేపల్లి రమేష్ గౌడ్, బాల్యమిత్రుడు ఉస్మాన్ భాయ్, జీవన్, రాకేష్, విష్ణు, గోపాల్ రెడ్డి, షంషీర్ ఖాన్, మాద్రమోని వెంకటేష్, మిద్దెల పాండురంగయ్య లతో పాటు తదితర కాలనీవాసులు పాల్గొని సంతోషం వ్యక్తపరుస్తూ ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేప మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



తొలి అక్షరం/నెక్కొండ జూన్ 10: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో అంతర్జాతీయ నేత్రదాన దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణం రాజీవ్ గాంధీ సెంటర్లోని సునేత్ర కంటి ఆసుపత్రి ఆవరణంలో నేత్ర సహాయకులు డాక్టర్ వెంకటేశ్వర్లు వారిచే ,మానవ మనుగడకు చెట్లే మూల ఆధారమని వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య వేప మొక్కను నాటించి, నీళ్లు పోయించడం జరిగింది. డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేత్రదానం చేసి అందులకు చూపును ప్రసాదించి మీ జన్మను ధన్యం చేసుకోవాలన్నారు. అట్లాగే నాతో వేప మొక్క నాటించడం సంతోషంగా ఉంది. అంతేకాకుండా ఆ రోజుల్లో రాజీవ్ గాంధీ సెంటర్లో వన ప్రేమికుడు సమ్మయ్య నాటించిన నాటిన మొక్కలు కొన్ని మహా వృక్షాలు అయినవి ప్రజలకు పక్షులకు ఉపయోగపడుచున్నవి వీరు చేసే సామాజిక సేవా ముందు తరాలకు ఒక వరం లాంటిదని డాక్టర్ వెంకటేశ్వర్లు, సమ్మయ్యను అభినందించారు.

# మధ్యాహ్న భోజన ఏజెన్సీ, పాఠశాల స్కావెంజర్‌లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 10: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు వంట ఏజెన్సీలకు,స్కావెంజర్స్ కు ఒక రోజు శిక్షణ కార్యక్రమంను మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆత్మకూరు(ఎం)నందు మండల విద్యాధికారి కె.మహాదేవ రెడ్డి ప్రారంభించటం జరిగినది.ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి మాట్లాడుతూ...పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారీ విషయంలోను వర్షాకాలంలో పాటించ వలసిన నియమాల గురించి వంట ఏజెన్సీ వారికి తగు సూచనలు చేయటం జరిగినది. మరియు స్కావెంజర్స్ పాఠశాలలో పరిసరాల శుభ్రత మొక్కల పెంపకం,వారి బాధ్యతల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కురెళ్ళ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యం. దామోదర్ ,రిసోర్స్ పర్సన్ పి.రమేష్,అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,వంట ఏజెన్సీ వారు, స్కావెంజర్లు, పాల్గొనటం జరిగినది.



# ప్రభుత్వ పాఠశాలలో అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధనలు

● పండుగ వాతావరణంలో పాఠశాలలు పునర్ ప్రారంభించారు.. ● మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలి..

● ఎడ్యుకేషన్, హెల్త్ న్యూట్రిషన్, సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి.. ● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 10:** మంగళవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి అధ్యక్షతన విద్యాశాఖ పై సమీక్ష సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో,తో కలిసి హాజరయ్యారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎడ్యుకేషన్, హెల్త్, సానిటేషన్, న్యూట్రిషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనలు, ఆరోగ్యం న్యూట్రిషన్ అందించాలనీ, సూచించినందున, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధనలు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో తరగతులు సబ్జెక్టుల వారిగా నిర్వహించడం జరుగుతుందని స్వచ్ఛమైన ఆహారం అందించడం జరుగుతుందన్నారు,ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులకు పిల్లలకు తెలియపరచి 100% ప్రభుత్వ పాఠశాలలో చేరి విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు,పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం పునర్ ప్రారంభం అవుతున్న సందర్భంగా ఒక పండగ వాతావరణం లో పాఠశాలలు ప్రారంభించాలని పరిసరాలను పరిశుభ్రంగా సానిటేషన్ చేయాలన్నారు, వేసవి సెలవులు ప్రధానోపాధ్యాయులకు సబ్జెక్టు టీచర్లకు ఫిజికల్ డైరెక్టర్లకు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి పిల్లలకు మంచి విద్య బోధనలు అందించేందుకు ఉపాధ్యాయులను తీర్చిదిద్దడం జరిగిందన్నారు,రాష్ట్రంలోనే జిల్లా విద్యాశాఖ మొదటి స్థానంలో నిలిచినందున అందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరూ వచ్చే ఏడాదిలలో అదేవిధంగా ముందస్తు ప్రణాళికలతో సాగాలని అన్నారు,ఈ సమీక్షలో మండల విద్యాధికారులు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులపై అనేక ముఖ్యమైన అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు,బడి బాట ప్రగతిపై నివేదిక:రోజువారీ అడ్మిషన్ డేటా, పాఠశాలవారీగా విద్యార్థుల నమోదు ఆదేశించారు.ఆంగన్‌వాడీ నుండి విద్యార్థుల నమోదు: కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఆంగన్‌వాడీల నుండి విద్యార్థులందరినీ మన ప్రాథమిక పాఠశాలలో జాయిన్ చేయాలని ఆదేశించారు.జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలు: మండలాల్లోని జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న పాఠశాలల వివరాలు, ఇప్పటికే ప్రారంభించినవి, త్వరలో ప్రారంభించబోయేవి గురించి ఏ రకమైన ప్రణాళికల ద్వారా ఆ పాఠశాలలను పున ప్రారంభించాలని కోరారు,ఇంటర్మీడియట్ అడ్మిషన్ వివరాలు: పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఇంటర్ కాలేజీలలో అడ్మిషన్ వివరాలు, ఇంకా నమోదు కాని విద్యార్థుల వివరాలను ఇంటర్మీడియట్ విద్యాశాఖ వారికి అందజేసి అందరు విద్యార్థులు ప్రభుత్వం జూనియర్ కళాశాలలో జాయిన్ అయ్యేవిధంగా ప్రోత్సహించాలని ఆదేశించారు.గ్రాండ్ పేటీఎం, పాఠశాల పరిశు భ్రత...జూన్ 12న నిర్వహించబోయే గ్రాండ్ పేటీఎం యొక్క యాక్షన్ ప్లాన్, పాఠశాలలు శానిటేషన్ వాటర్ ఫెసిలిటీ సివిల్ వర్క్ష ఎలక్ట్రిఫికేషన్ అన్ని తరగతుల పరిశుభ్రం చేయాలన్నారు,విద్యార్థుల నమోదు పెంపు, నాణ్యత గల విద్యాప్రభుత్వ పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం, టెక్స్ట్ పుస్తకాలు, లతో పాటు నాణ్యమైన గుణాత్మక విద్యాబోధన జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం కలిగేలా పాఠశాలలన్నిటిని మన వసతులను సౌకర్యాలను తల్లిదండ్రులకు చూపించాలని అవగాహన కల్పించారని,ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం, టెక్స్ట్ పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫార్మ్ లతో పాటు నాణ్యమైన గుణాత్మక విద్యాబోధన జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మహంకాళి బుచ్చయ్య, డి సి బి సెక్రటరీ బాలాజీ, డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ అప్పారావు, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్, ఏసీ సంతోష్, డి సి బి అసిస్టెంట్ సెక్రటరీ సతీష్ , ముజాహిద్, పాల్గొన్నారు.



## గ్రామంలోని పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదవాలి

### - పలు గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించిన ఉపాధ్యాయులు

**తొలి అక్షరం/మరిపెడ జూన్ 10:** మహబూబాద్ మరిపెడ మండలం లోని తాళ్ల ఉకల్ గ్రామపంచాయతీలలో గ్రామ పెద్దలు నాయకుల సమక్షంలో,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలు ఊరిలోని పిల్లలు అందరూ ప్రైవేట్ పాఠశాలలకి వెళ్లకుండా మన ఊరిలోని ప్రభుత్వ పాఠశాలలో చదవాలని,దానికి అందరం కలిసి కృషి చేయాలని తీర్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ గత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లలకు అధిక మార్కులు వచ్చాయని అందువల్ల గ్రామంలోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అక్కడ ఆడుకోవడానికి ఆట వస్తువులు మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు పిల్లలకు ఉన్నాయని తెలియజేశారు. అదేవిధంగా పదవ తరగతిలో అధిక మార్పులు సాధించారు అని ఇప్పుడు వచ్చే వాళ్ళు కూడా అలా సాధించే విధంగా కృషి చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీల్ మురళీకృష్ణ మంగు నాయక్ హరి మంజు భార్గవి జహీర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖబర్దార్ కాంగ్రెస్ పార్టీ నాయకులరా..?

● భారత రాజ్యంగాన్నీ తుంగలో తొక్కి ఎమర్జెన్సీ విధించిన కాంగ్రెస్ పార్టీ ● రాజ్యాంగ పీఠికను చేతిలో పట్టే అర్హత మీకు ఉందా? ● పేదలకు ఓటు హక్కే వద్దన్న గాంధీ మీకు బాపూజీ కావచ్చు... ● మాకు ఓటు హక్కు కల్పించిన అంబేద్కర్ ఆదాధ్య దైవం ● అంబేద్కర్ ను ప్రత్యేక ఎన్నికల్లో రెండు సార్లు ఓడగొట్టింది కాంగ్రెస్ పార్టీ కాదా? ● నరేంద్రమోదీ చలవతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం అయింది ● గతంలో కాంగ్రెస్ పార్టీ కదా అధికారంలో ఉంది" మరి 33 ఏళ్ల ఎమ్మార్పీఎస్ పోరాటం మీకు కనబడలేదా?

● ఎంకనోళ్ల వెంకటేష్" బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్10:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్ వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీజేపీ పార్టీ పైన చేసిన తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొడుతూ బీజేపీ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంకనోళ్ల వెంకటేష్, ప్రశాంత్, లక్ష్మీ కాంత్ రెడ్డి, పిట్టల సురేష్, బోయ కుర్మయ్య, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలహాబాద్ కోర్ట్ ఇందిరాగాంధీ పార్లమెంట్ సభ్యత్వాని రద్దు చేసినందుకు, అధికారం మీ చేతిలో ఉందని అప్పట్లో ఎమర్జెన్సీ విధించి అందరినీ జైల్లో వేసిన కాంగ్రెస్ పార్టీ, భారత రాజ్యంగాన్ని ఏవిదంగా గౌరవించిందో చెప్పాలి. రాహుల్ గాంధీ రాజ్యాంగ పీఠికను చేతిలో పట్టుకొని తిరుగుతాడు కదా, అంబేద్కర్ ను ప్రత్యేక్ష ఎన్నికల్లో రెండు సార్లు ఓడగొట్టింది అప్పటి ప్రధాని నెహ్రూ ఏ పార్టీకి చెందిన వారని ప్రశ్నిస్తున్నాను. బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఓటు హక్కు వద్దన్న గాంధీ మీకు బాపూజీ కావచ్చు కాదనను, రాజ్యాంగ ముసాదా కమిటీలో అంబేద్కర్ కు చోటు కూడా ఇవ్వకుండా అవమానించింది కాంగ్రెస్ పార్టీ పెద్దలు కారా అని ప్రశ్నించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మనిషికి ఓటు హక్కు కల్పించి ఈ రోజు ఓటు కోసమైనా సరే అన్ని పార్టీల నాయకులు మా ఇంటి ముందుకు వస్తున్నారంటే అది అంబేద్కర్ చలువ కాదా...గతంలో పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ లను ఓటు బ్యాంకు గా చూసింది తప్ప, వారి జీవితాల్లో మార్పు ఎందుకు తీసుకురాలేదో కాంగ్రెస్ నాయకులు చెప్పాలి. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 33 ఏండ్లగా మందకృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమం మీకు కనిపించలేదా, ఎస్సీలను అక్కున చేర్చుకొని భారత ప్రధాని శ్రీ నరేంద్రమోదీ హైదరాబాద్ వచ్చి మాట ఇచ్చి ఎస్సీ వర్గీకరణ అమలు చేయించి మాట నిలబెట్టుకున్న మోదీ అప్పటి వరకు మందకృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమం మీ కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోదీ చలువతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం అయింది అని అందరికీ తెలుసని తెలిపారు. ఈ రోజు ఏదో ఎస్సీలకు మాదిగలకు మంత్రులను చేసినం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకు లారానరేంద్రమోదీ ప్రధాని కాగానే మొదటి రాష్ట్రపతిని ఒక ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రామ్ నాథ్ కోవింద్ ను రాష్ట్రపతి చేసిన ఘనత నరేంద్రమోదీదే.నరేంద్రమోదీ క్యాబినెట్లో 36 మంది ఎస్సీ లు కేంద్రమంత్రులుగా పనిచేశారు. బీజేపీ పార్టీలో అధ్యధిక ఎంపీ స్థానాల్లో ఎస్సీలు ఉన్నారు గుర్తుంచుకోండి. మీ వీపు మీకు కనబడదు, ప్రజలకు కనిపిస్తాది కావున ప్రగల్భాలు మాని ఇచ్చిన హామీలపైన సోయి పెట్టండి అని హితవు పలికారు.

## యాదాద్రి నరసింహ స్వామి దర్శనానికి విచ్చేసిన పూరి జగన్నాథ్ నియోజకవర్గం ఎమ్మెల్యే దిపాస్ పట్నాయక్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 10:** ఒరిస్సా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పూరి జగన్నాథ్ నియోజవర్గ ఎమ్మెల్యే దిపాస్ పట్నాయక్ మంగళవారం రోజున యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మెమోటో అందించడం జరిగింది. ఈ సందర్భంగా పూరి జగన్నాథ్ నియోజవర్గ ఎంఎల్ఏ దిపాస్ పట్నాయక్ మాట్లాడుతూ 1997లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఇన్చార్జిగా ఇక్కడ పనిచేసిన అప్పటి జ్ఞాపకాలని గుర్తు చేసుకోవడం జరిగింది. ప్రస్తుత పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రమోద్ కుమార్ గారూ వీళ్ళందరూ నాతోనే కలిసి ఎన్ ఎస్ యు ఐ లో పని చేశారని గుర్తు చేసుకోవడం జరిగింది. పీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ భువనగిరి పట్టణ స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేయించడం జరిగింది.



## ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, కళ్యాణ లక్ష్మీ ,షాధి ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు,ఆత్మకూరు(ఎం) మండల కేంద్రాల్లో మంగళవారం రోజున కళ్యాణ లక్ష్మీ, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేసారు.ఆలేరు మండల కేంద్రంలో 161మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను,441 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను బీర్ల అయిలయ్య పంపిణీ చేయడం జరిగింది. ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జేఏఎస్ ఫంక్షన్ హాల్లో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ, కళ్యాణ లక్ష్మీ-షాధీ ముబారక్ చెక్కులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమాలలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సేంద్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి

**తొలి అక్షరం/పాపన్నపేట జూన్ 10:** రైతులు సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంపొందించుకొని ఆ దిశగా పంటలను పండించేందుకు కృషి చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్తలుపేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వరి పరిశోధన సంస్థ, కృషి విజ్ఞాన కేంద్రానికి సంబంధించినటువంటి శాస్త్రవేత్తలు రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి పంటకు ముందు మట్టి నమూనా పరీక్షలను నిర్వహించుకొని భూసార పరీక్షల ఫలితాల ద్వారా తగిన మోతాదులో ఎరువులను వాడితే దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు. దీంతో పాటు ప్రకృతి, సేంద్రియ వ్యవసాయానికి సంబంధించినటువంటి మెలకువలు నేర్చుకొవడము ద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించే అవకాశం ఉందన్నారు. ఈ పద్ధతుల వలన వారికి, ఇతర పంటలకు కీటకాల, ఇతర తెగుల నివారణ జరుగుతుందన్నారు. నూతన వంగడాలు, కాండం తొలిచి పురుగు, అగ్గి తెగుల నివారణ వంటివి తమ పంటలలో సోకితే ఇలాంటి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి అనే వాటిపై రైతులకు శాస్త్రవేత్తలు వివరించారు.శాస్త్రీయ పద్ధతులను అనుసరించుతూ వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ రైతులు వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలని ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేంద్ర కుమార్, డాక్టర్ ఎమ్మెస్ ప్రసాద్, డాక్టర్ సాయిప్రసాద్, డాక్టర్ చిన్నబాబు, డాక్టర్ రవికుమార్, ఆత్మ డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ అంబికా సోని, ఎడిఏ విజయనిర్మల, ఏవో నాగ మాధురి, ఏఈఓలు అభిలాష్, జనార్దన్, రజితతో పాటు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పబ్బతి ప్రభాకర్ రెడ్డితో పాటు గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.



# ఝాన్సమ్మకు ఘన స్వాగతం

- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్‌గా నియామకానికి సంబరాలు






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జూన్ 10:** టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ గా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి నియమితులవడంపై జిల్లా వ్యాప్తంగా విజయోత్సవాలు చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో కలిసి నెల్లుట్ల క్రాస్ వద్ద చేరుకున్న ఝాన్సమ్మకు నాయకులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.వందలాది వాహనాలతో ఊరేగింపు కొనసాగగా, జనగామ నుండి పాలకుర్తి వరకు అడుగడుగున స్వాగతం పలికారు. పూల వర్షం, డీజే సప్పులతో డాన్స్ లతో కార్యకర్తలు సంబరాలను అంబరాన్నంటించారు. పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ నినాదాలతో ప్రాంగణం మార్మోగిపోయింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మా అత్తమ్మ ఝాన్సి రాజేందర్ రెడ్డి కి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పదవి కల్పించిన పార్టీ అధిష్టానానికి హృదయపూర్వక ధన్యవాదాలు. వారి నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడుతుంది," అని తెలిపారు.అదే సమయంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. పార్టీ నన్ను గుర్తించి ఈ పదవిని కట్టబెట్టడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేస్తాను. కార్యకర్తల సమస్యలపై పూర్తి కృషి చేస్తాను," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, యువజన శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు

# ఫ్లెక్సీలు పెట్టిన గంటలోనే మానుకోటలో ఫ్లెక్సీలు మాయం

- అమ్మ పెట్టదు అడుక్కు తిననీయదు అన్నట్టుగా ఓర్వలేని వారే ఈ పని చేశారు
- సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తుంటే ఓర్వలేక పోతున్నారు
- ప్రభుత్వాల వల్ల కానీ పనులు తను సింగిల్‌గా చేస్తున్నాడు అనే కుట్ర




**తొలి అక్షరం/మరిపెడ జూన్ 10:** బహుజనవాది డాక్టర్ వివేక్ పుట్టినరోజు ఈనెల 12వతేదీన ఉండగా మహబూబాబాద్ పట్టణంలో డాక్టర్ వివేక్ టీమ్ ఆధ్వర్యంలో ఈరోజ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి స్తంభాలకు కట్టిన గంటలోనే ఫ్లెక్సీలు మొత్తం మాయం గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో ఫ్లెక్సీలను తొలగించినట్టుగా సమాచారంమహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ వివేక్ పుట్టినరోజు ఫ్లెక్సీలు తీసివేయడంపై మండిపడుతున్న డిఎస్ఎఫ్ఐ నాయకులు, తమ కార్యకర్తలు డాక్టర్ వివేక్ టీమ్ బాధ్యులు తక్షణమే ఫ్లెక్సీలు తొలిగించిన వారిని గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నరూ డాక్టర్ వివేక్ టీమ్ ఎస్ఎఫ్ఐ నాయకుల ఆధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది వారు మాట్లాడుతూ సిసి కెమేరాలు పరిశీలిస్తే ఫ్లెక్సీలు తొలిగించిన వ్యక్తులు చిక్కే అవకాశం ఉంది ఎట్టి పరిస్థి తుల్లో ఇలా తప్పు చేసిన వారిని వదిలేసే ప్రసక్తే లేదు అన్నారు ప్రజలకు మంచి చేసే వారికి చేయూతని అందించేది పోయి ఇలా చేయడం చాలా దారుణం అన్నారు

# రామ (పద్మ శ్రీరామయ్య) కోటి విత్తనాల సేకరణ

**తొలి అక్షరం/కాజీపేట మే 11:** కాజీపేట నగరానికి చెందిన పర్యావరణ పరిరక్షకుడు కొలిపాక ప్రకాష్ గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నారు. పద్మశ్రీ వన జీవి రామయ్య గారి స్ఫూర్తితో ఈ సంవత్సరానికి గాను మంగళవారం సోమిడిలో రామకోటి (పద్మశ్రీ రామయ్య) విత్తనాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. మంగళవారం మధ్యాహ్నం సోమిడి ప్రాంతంలో కొంతమంది యువకులతో కలిసి రామకోటి విత్తనాలు సేకరించి వర్షాకాలంలో గుట్టలు మైదాన ప్రాంతాలు ప్రభుత్వ భూములలో చల్లమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జి.కార్తీక్, కే.సుశాంత్, కె.విష్ణు, త్రిదేవ్, శ్రావణ్ కుమార్, జంపయ్య, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాసవి క్లబ్ అంతర్జాతీయ

# అధ్యక్షుడి జన్మదిన వేడుకలు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జూన్ 10:** వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ వాసవి శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో ఆయుష్ ఆయుర్వేద వైద్యశాల వద్ద మొక్కలు నాటారు .అనంతరం పట్టణంలో అన్నారం రోడ్డుకు బీదలకు అన్నదాన వితరణ చేశారు .ఇందుకు సహకరించిన మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వారికి సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజియన్ సెక్రటరీ చౌదారపు రాము, అధ్యక్షులు చిదురాల నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి గోపారపు నిరంజన్ శివాజీ యూత్ క్లబ్ జోన్ చైర్మన్ సాయి తేజ, అధ్యక్షుడు సిహెచ్ నిఖిల్, క్లబ్ బాధ్యులు తమ్మి రమేష్ మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్ అధ్యక్షులు సాయినాథ్ మొక్కలు నాటే కార్యక్రమంలో అవోపా జిల్లా బాధ్యులు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యులు డాక్టర్ పీ కిరణ్ కుమార్ , పాల్గొని మాట్లాడుతూ జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అనీయం అన్నారు, పట్టణ ప్రముఖులు లైన్స్ క్లబ్ బాధ్యులు తుమ్మేటి వెంకట్ రెడ్డి, యోగ శిక్షకులు స్పందన సంఘ బాధ్యులు పాల్గొనగా సుమారు 200 మందికి అన్నదాన వితరణ చేశారు.

# కాజీపేట పోలీస్ స్టేషన్ నుండి ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న శివకృష్ణ

- సన్మానం చేసిన పోలీస్ ఇన్స్పెక్టర్ వై.సుధాకర్ రెడ్డి, సిబ్బంది



**తొలి అక్షరం/కాజీపేట మే 11:** కాజీపేట లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసి శుక్రవారం ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన వెళుతున్న శివకృష్ణను వరంగల్ కమిషనరేట్ ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. సుదీర్ఘకాలం ఎస్సైగా పనిచేసిన శివ కృష్ణ సేవలు స్లాగనీయమని ఈ సందర్భంగా కొనియాడారు. క్రమశిక్షణ పట్టుదలతో పనిచేసిన వారిని ప్రజలు గుర్తిస్తారని అదేవిధంగా శివకృష్ణ ఎస్ఐ గా పనిచేసి నిరూపించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాజీపేట టౌన్ సిఐ వై. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సై శివకృష్ణ సుదీర్ఘ కాలం పని చేసి మచ్చలేని అధికారిగా పేరు పేరు తెచ్చుకున్నారని సిబ్బంది తో కలుపుగోలుగా ఉంటూ ప్రజల్లో కలిసిపోయి పని చేశారని శివకృష్ణ ఎక్కడ పని చేసిన మంచి పేరు సంపాదించాలని ఇన్స్పెక్టర్ గా మంచి పేరు ప్రతిష్టలు గడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నవీన్, ఏఎస్ఐ శ్రీధర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కార్యకర్తలకు యోగా శిక్షణ,హరిత యోగా కార్యక్రమం

- ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి. కిరణ్ కుమార్




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్10:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తొర్రూరులోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలు, ఏఎన్ఎంలకు యోగా శిక్షణ అందించారు.ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి. కిరణ్ కుమార్ సారథ్యంలో ప్రముఖ యోగా శిక్షకులు మురళీకృష్ణ, స్పందనలు సామాన్య యోగాసనాలను నేర్పించి వారితో అభ్యాసం చేయించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలు, ఏఎన్ఎంలు యోగాసనాల ప్రాముఖ్యతను తెలుసుకుని, వాటిని క్రమం తప్పకుండా ఆచరించడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు.యోగా శిక్షణతో పాటు, హరిత యోగా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, యోగా అనుసంధానాన్ని తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా డా. కిరణ్ కుమార్ మాట్లాడుతూ...ఈ కార్యక్రమాలు అంతర్జాతీయ యోగా దినోత్సవ స్ఫూర్తిని పెంపొందిస్తూ, సమాజంలో యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంలో దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# నందనం గ్రామ బడుగు యాదగిరికి సీఎంఆర్ఎఫ్ 60 వేల చెక్కు అందచేత

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 10:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నందనం గ్రామానికి చెందిన బడుగు యాదగిరికి ఇంటి దగ్గర కాంగ్రెసు పార్టీ నాయకులు భువనగిరి ఆదర్శ రైతుల మండల అధ్యక్షుడు మొలుగు లక్ష్మయ్య అందచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన రేవంత్ రెడ్డి సర్కార్లో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కు పేద ప్రజలకు ఎంతో సహాయపడుతుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు కడమంచి సాయిలు, అందే రాములు, రచ్చ సత్తయ్య, బడుగు శ్రీశైలం, బొద్దుల సిద్దేశ్వర్, కళ్లెం రాములు, చేగురి ఈశ్వరయ్య,పోలేపాక మల్లేష్, పాల్గొన్నారు.

# ఘనంగా ఎత్తరి గణేష్ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 10:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో మంగళవారం రోజున దళిత బహుజన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎగ్గిడి బాలయ్య,సీనియర్ జర్నలిస్టు మొగులయ్య, నాయకులు బోట్ల శ్రీనివాస్, వంగపల్లి సాయి,బోట్ల కృష్ణ, నల్ల జహంగీర్, వంగపల్లి శ్రీకాంత్, వంగపల్లి సురేష్, కొల్లూరి రాజు,బోట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ పరిశీలించిన ఎలక్షన్ సీఈఓ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 10:** యాదాద్రి కలెక్టర్ కార్యాలయంలో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ ను మంగళవారం రోజున పరిశీలించిన ఎలక్షన్ సీఈఓ.


# పాపన్నపేటలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందజేత



**తొలి అక్షరం/పాపన్నపేట జూన్ 10:** మండల కేంద్రమైన పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం నాడు 62 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు పత్రాలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి నయీమ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, బొల్లి మల్లయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు గౌస్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ అప్ప, నిటలక్షప్ప, ఖలీమ్,నరేందర్ గౌడ్,లక్ష్మణ్, విట్టల్, చోటు, వినేష్, దోమకొండ కిషన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# యోగా.. ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన గిఫ్ట్: చిరంజీవి

మెగాస్టార్ చిరంజీవి యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ సోషల్ మీడియా ద్వారా తన అమూల్యమైన



అభిప్రాయాన్ని పంచుకున్నారు. యోగాను ప్రపంచానికి భారత్ ఇచ్చిన గిఫ్ట్ గా ఆయన పేర్కొన్నారు. జూన్ 21న యోగా దినోత్సవాన్ని అందరూ కలిసి జరుపుకోవాలని చిరు పిలుపునిచ్చారు. ఈ మేరకు మెగాస్టార్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పెషల్ పోస్టు పెట్టారు. "ఫోకస్ వల్ల ఫిట్‌నెస్ పెరుగుతుంది. కానీ, యోగా ఈ రెండింటినీ పెంచుతుంది. ఈ ఏడాది అంతర్జాతీయ యోగా డేను అందరం కలిసి సెలబ్రేట్ చేసుకుందాం. ప్రపంచానికి మన దేశం ఇచ్చిన బహుమతి యోగా. సరిహద్దులు దాటి దీన్ని సెలబ్రేట్ చేసుకుందాం" అని రాసుకొచ్చారు. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత రెండింటినీ పెంపొందించడంలో యోగా ఒక సమగ్రమైన మార్గమని ఈ సందర్భంగా చిరంజీవి నొక్కి చెప్పారు. ఇక, యోగాకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా అంతర్జాతీయ యోగా మాసోత్సవాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాల్లో యోగా డేను నిర్వహిస్తున్నారు. దీనిపై ప్రధాని మోదీ కూడా హర్షం వ్యక్తం చేశారు. ఏపీలో యోగా దినోత్సవంపై ప్రజల్లో ఉత్సహాన్ని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని మోదీ అన్నారు.

# గద్దర్ అవార్డుల మొమెంటో విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం



దశాబ్దకాలం తర్వాత తెలంగాణ ప్రభుత్వం గద్దర్ పేరుతో సినిమా అవార్డులను ప్రకటించిన విషయం విదితమే. గద్దర్ అవార్డుల విజేతలను ఇదివరకే ప్రకటించిన ప్రభుత్వం, ఈ నెల 14న హైటెక్స్ వేదికగా అవార్డుల ప్రధానోత్సవ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో గద్దర్ అవార్డుల జ్ఞాపికను ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. జ్ఞాపికలో చేతికి రీల్ చుట్టుకున్నట్లుగా ఉండి, పైన చేతిలో డప్పు పట్టుకున్నట్లుగా, ఆ డప్పు మీద తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ముద్రించారు. గద్దర్ గుర్తింపుగా డప్పును ముద్రించినట్లు తెలుస్తోంది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సినిమాటోగ్రఫీ శాఖ సంయుక్తంగా దీన్ని రూపొందించాయి. 14వ తేదీన జరగనున్న గద్దర్ అవార్డుల ప్రధానోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు హాజరుకానున్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు విజేతలకు జ్ఞాపికలను అందజేస్తారు. ఈ వేడుక కోసం నగరంలోని పలు ప్రాంతాల్లో హోర్డింగ్‌లను ఏర్పాటు చేయనున్నారు.

# సూపర్ హిట్టు వచ్చినా ఆమెను పట్టించుకోరేంటి..?



టాలెంట్ ఉన్నా కూడా కొంతమంది హీరోయిన్స్ కి ఎందుకో పెద్దగా లక్ కలిసి రాలేదు. అయినా సరే వాళ్ల టాలెంట్ తో నెట్టుకొస్తుంటారు. అలాంటి వారిలో ఒకరు చెన్నై చిన్నది ఐశ్వర్య రాజేష్. తెలుగు మూలాలున్న ఈ భామ తమిళ్ లో పుట్టి పెరగడం వల్ల అక్కడ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది. సినీ నేపథ్యం ఉన్నా కూడా అవకాశాల కోసం కొత్త వాళ్ల లానే కష్టపడింది. తమిళ్ తో పాటు మలయాళ, కన్నడ సినిమాలను చేస్తూ తెలుగు లో వరల్డ్ ఫేమస్ లవర్ చేసింది. ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల అమ్మడికి లక్ కలిసి రాలేదు. ఐతే ఐశ్వర్యని చూస్తే కట్టు బొట్టు చక్కని తెలుగు అమ్మాయిలానే ఉంటుంది. అందుకే అమ్మడికి లేట్ అయినా సక్సెస్ వచ్చింది. విక్టరీ వెంకటేష్ చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో అమ్మడు సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమాలో ఐశ్వర్య రాజేష్ పాత్ర ఆడియన్స్ ని ఖుషి చేసింది. ఐతే ఇన్నాళ్లు తెలుగులో సక్సెస్ లేదు కాబట్టి అవకాశాలు రాలేదు అనుకున్నారు కానీ సంక్రాంతికి వస్తున్నాం లాంటి బ్లాక్ బస్టర్ పడ్డాక కూడా అమ్మడికి మరో ఛాన్స్ రాలేదు. సూపర్ హిట్ కొట్టాక కూడా అవకాశం రాకపోవడం షాకింగ్ గానే ఉంది. ఐశ్వర్య రాజేష్ ప్రస్తుతం తమిళ్ లో 3 సినిమాలు చేస్తుంది. అందులో ఒకటి పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటుంది. రెండు సినిమాలు సెట్స్ మీద ఉన్నాయి. వీటితో పాటు అమ్మడు ఓ కన్నడ సినిమా చేస్తుంది. తెలుగులో ఇంకా ఇంకా సినిమాలు చేయాలని ఉందని ఐశ్వర్య కోరుతున్నా ఆమెకు సరైన ఛాన్స్ లు మాత్రం రావట్లేదు. ఐశ్వర్య రాజేష్ మాత్రం ఓ పక్క కోలీవుడ్ లో వరుస ప్రాజెక్ట్ లు చేస్తూనే తెలుగు నుంచి వచ్చిన ఛాన్స్ లు చేస్తుంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత అనిల్ రావిపూడి చేస్తున్న మెగా 157 లో కూడా ఐశ్వర్య రాజేష్ నటిస్తుందని టాక్ నడుస్తుంది. అదే నిజమైతే మాత్రం ఐశ్వర్య పంట పండినట్టే లెక్క. ఆల్రెడీ చిరంజీవి సినిమాలో నయనతార హీరోయిన్ గా ఫిక్స్ అయ్యింది. ఐశ్వర్య రాజేష్ చేసినా సెకండ్ హీరోయిన్ గా చేయాల్సిందే. మరి ఆ ఛాన్స్ కూడా ఉందో లేదో త్వరలో తెలుస్తుంది.

# త్రిప్తి కోసం టాలీవుడ్ ఎదురుచూపులు..!




బాలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసినా సరే యానిమల్ తో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది త్రిప్తి డిమ్రి. ఒక్క సినిమాతో అమ్మడి ఫేట్ మారిపోయింది. బీ టౌన్ హాలిలిట్ బ్యూటీల్లో ఒకరుగా ఆమె సూపర్ ఇమేజ్ తెచ్చుకుంది. యానిమల్ తో కెరీర్ లో జోష్ పెంచుకున్న త్రిప్తి డిమ్రి ఆ నెక్స్ట్ వరుస ఛాన్స్ లు అందుకుంటుంది. ఇప్పటికే బాలీవుడ్ లో 3 సినిమాల దాకా చేసిన త్రిప్తికి టాలీవుడ్ నుంచి కూడా ఆఫర్లు వస్తున్నాయని తెలుస్తుంది. ఆల్రెడీ సెట్స్ మీద ఉన్న సినిమాల కోసం కూడా త్రిప్తిని హీరోయిన్ గా అడుగుతున్నారట. ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో సినిమాకు త్రిప్తిని తీసుకునే అవకాశం ఉందని టాక్. అదే కాకుండా మరో రెండు సినిమాల్లో కూడా త్రిప్తికి ఛాన్స్ ఇస్తున్నట్టు ఫిం నగర్ టాక్. అందులో ఒకటి పాన్ ఇండియా సినిమా అని తెలుస్తుంది. త్రిప్తి డిమ్రి తెలుగు ఎంట్రీ కోసం ఆమె ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. యానిమల్ సినిమాతో ఆమెకు వచ్చిన హాలిలిట్ ఇమేజ్ ని కొనసాగించాలని చూస్తుంది త్రిప్తి. టాలీవుడ్ నుంచి వచ్చిన ఆఫర్స్ కూడా తన గ్లామర్ షో కోసమే అన్నట్టుగా తెలుస్తుంది. త్రిప్తి స్కిన్ షోకి తెలుగు ఆడియన్స్ కూడా ఫిదా అయ్యారు. యానిమల్ తో ఆమె సోషల్ మీడియా ఫాలోవర్స్ సంఖ్య పెరిగింది. అంతేకాదు ఆమె చేస్తున్న బాలీవుడ్ సినిమాలకు కూడా సూపర్ బజ్ వస్తుంది. ఇక అమ్మడి ఫోటో షూట్స్ అయితే నెక్స్ట్ లెవెల్ అనిపిస్తాయి. కీరీర్ పరంగా యానిమల్ తో వచ్చిన ఈ హై ని ఏమాత్రం తగ్గకుండా జాగ్రత్త పడుతుంది త్రిప్తి డిమ్రి. తెలుగు ఎంట్రీ ఇస్తే మాత్రం అమ్మడికి ఇక తిరుగు ఉండదని చెప్పొచ్చు. కచ్చితంగా త్రిప్తి టాలీవుడ్ లో టాప్ ప్లేస్ కి వెళ్లే ఛాన్స్ ఉంటుంది. ప్రస్తుతానికి తారక్ నీల్ సినిమాలోనే అమ్మడి పేరు వినిపిస్తుండగా నెక్స్ట్ రాబోతున్న సినిమాల డీటైల్స్ కూడా త్వరలో తెలుస్తాయి. త్రిప్తి ఏం చేసినా సరే ఆమె ఫ్యాన్స్ ఖుషి అవుతున్నారు. అమ్మడి ఫోటో షూట్స్ కి బీభత్సమైన ఫ్యాన్స్ ఉండగా సౌత్ సినిమాల్లో అమ్మడి హవా మొదలైతే మాత్రం పాన్ ఇండియా లెవెల్ లో త్రిప్తి పేరు మారుమోగేలా ఉంటుందని అంటున్నారు.

# మానవ యంత్రంలా చూపించే ప్రయత్నం చేశాం

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ కాంబినేషన్‌లో 'వార్ 2' చిత్రం రానున్న సంగతి తెలిసిందే. ఇటీవల రిలీజ్ చేసిన టీజర్‌తో ఒక్కసారిగా అంచనాలు అమాంతం పెరిగాయి. ఇక ఈ టీజర్‌లో ఎన్టీఆర్ లుక్స్, స్టైలింగ్ గురించి అందరూ మాట్లాడుకున్నారు. ఇక తన కాస్ట్యూమ్స్‌కి, తన పని తనానికి వచ్చిన ప్రశంసలు, అభిమానుల నుంచి వచ్చిన ప్రేమను చూసి 'వార్ 2' కాస్ట్యూమ్ డిజైనర్ అనైతా ష్రాఫ్ అడజానియా ఆశ్చర్యపోయారు. దేశంలోనే అత్యుత్తమ స్టైలిస్ట్‌గా గౌరవించబడే అనైతా ఈ మేరకు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. "'వార్ 2'లో మొదటిసారి ఎన్టీఆర్‌తో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనతో పని చేయడం పూర్తిగా సంతోషాన్ని ఇచ్చింది. ఆయన సెట్స్‌లోకి ఎంట్రీ ఇస్తే ఆ ఎనర్జీ అంతా అందరిలోకి వచ్చేస్తుంటుంది. ఆయనలో ఏదో తెలియని ఆకర్షణ శక్తి ఉందనిపిస్తుంది. తన చుట్టూ ఉన్న వాతావరణాన్ని ఎంతో ఉల్లాసంగా ఉంచుతారు. ఆపై అతను పోషిస్తున్న పాత్రలో ఎన్నో రకాల లేయర్స్ ఉంటాయి. అందుకే ఎన్టీఆర్ కోసం చాలా లుక్స్ డిజైన్ చేశాం. ఆయన పాత్రలోని స్వభావాన్ని ప్రతిబింబించేలా కాస్ట్యూమ్స్ డిజైన్( చేశాం. ఓ లక్ష్యంతో, ఉద్దేశ్యంతో పనిచేసే మానవ యంత్రంలా చూపించే ప్రయత్నం చేశాము"అని అన్నారు. ఆదిత్య చోప్రా నిర్మాణంలో అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన చిత్రం 'వార్ 2'. కియారా అద్వానీ ఈ చిత్రంలో ప్రధాన పాత్రను పోషించారు. ఆగస్టు 14న హిందీ, తమిళం , తెలుగు భాషలలో వార్ 2 భారీ ఎత్తున విడుదల కానుంది.



# మాల్దీవ్స్ టూరిజం బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినాకైఫ్



బాలీవుడ్ నటి కత్రినాకైఫ్‌ను మాల్దీవులు తన గ్లోబల్ టూరిజం బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది. ఈ విషయాన్ని మాల్దీవ్స్ మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేషన్ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ నియామకంపై కత్రినా కైఫ్ ఆనందం వ్యక్తం చేశారు. మాల్దీవులు ఒక అందమైన స్వర్గధామంలాంటిది. ప్రకృతి, ప్రఖ్యాతి, ప్రశాంతత కలబోతగా కనిపించే ఈ దేశాన్నికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇక పర్యాటకులను ఆకర్షించేందుకు విజిట్ మాల్దీవ్స్ పేరుతో ప్రత్యేక సమ్మర్ సేల్ ప్రచారాన్ని తాజాగా ప్రారంభించింది. ఇందులోభాగంగానే కత్రినా కైఫ్ మాల్దీవుల రాయబారిగా ఎంపిక చేసినట్లు తెలిపింది. ఈ ప్రకటన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాల్దీవుల పర్యటనకు నెల రోజుల ముందు రావడం విశేషం.

# తాజాగా మరో వివాదంలో 'కన్నప్ప'.. క్లారిటీ ఇచ్చిన విష్ణు



మంచు విష్ణు ప్రధాన పాత్రలో ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కన్నప్ప' ఈ సినిమా తాజాగా ఓ వివాదంలో చిక్కుకుంది. సినిమాలో బ్రహ్మానందం, సప్తగిరి పోషించిన పాత్రల పేర్లు తమ మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని ఓ వర్గం ఆందోళన చేపట్టింది. సినిమాలో పేర్లను తొలగించకపోతే.. సినిమా విడుదలను అడ్డుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది. గుంటూరులో జరిగిన ప్రీ రిలీజ్ వేడుకలో కూడా ఆందోళన చేపట్టారు. తాజాగా ఈ వివాదంపై హీరో మంచు విష్ణు స్పందించారు. ఎవరి మనోభావాలు దెబ్బతీయకుండా సినిమాను తెరకెక్కించామని ఆయన అన్నారు. సినిమా విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నామని.. హిందూ సంప్రదాయాలను గౌరవిస్తూ.. ఆ పరమశివుడిని భక్తితో చూపించామని ఆయన పేర్కొన్నారు. సన్నివేశాలు తెరకెక్కించే ముందు ప్రతి రోజు భక్తితో పూజలు చేశామని.. వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నామని అన్నారు. సినిమా స్క్రిప్ట్ దశలో ఉన్నప్పుడే వేదాధ్యయనం చేసిన వారితో పాటు, పలువురు ఆధ్యాత్మిక వేత్తల నుంచి సూచనలు తీసుకున్నామని తెలిపారు. భక్తి తత్వాన్ని వ్యాప్తి చేయడమే కన్నప్ప సినిమా వెనుక ఉన్న అసలు ఉద్దేశమని.. అంతేకానీ, వివాదాలు కాదని అన్నారు. సినిమా విడుదల అయ్యే వరకూ ప్రతీ ఒక్కరు ఓపికతో ఉండాలని.. విడుదలకు ముందే ఓ నిర్ణయానికి రాకండి అంటూ విజ్ఞప్తి చేశారు.